18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

శనివారం | 7 డిసెంబర్ 2024 | పేజీలు 8


### కాణిపాకం ఆలయ నూతన ఈఓగా

## పెంచల కిషోర్ పదవి భాద్యతలు స్వీకరణ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నూ తన ఈవోగా పెంచల కిషోర్ శుక్రవారం ఉదయం పదవి భాద్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కాణిపాకం ఆలయ ఈఓగా గతంలో ఉన్న పట్టేం గురుప్రసాద్‌ను దేవాదాయ శాఖకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఆస్థానంలో రెవెన్యూశాఖలో ఉన్న పెంచల కిషోర్‌ను కాణిపాకం ఆలయ నూతన ఈఓగా నియమించింది. ప్రభుత్వ ఉత్తర్యులు మేరకు శుక్రవారం పెంచల కిషోర్ ఆలయ నూతన ఈఓగా పదవి భాద్యతలు స్వీకరించారు. అనంతరం ఆలయ అధికారులను, ఆలయ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు.



## ముగిసిన పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం

### ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పర్యవేక్షణలో విజయవంతం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన పంచమి తీర్థ పుణ్య స్నానాలు ఆచరించడానికి అశేషంగా భక్త జనాలు తరలి వచ్చారు. వీరికి ఎలాంటి ఇబ్బందికర వాతావరణం కలగకుండా భద్రతా ఏర్పాట్లను ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పర్యవేక్షించారు. అమ్మవారి పంచమితీర్థం పుణ్య స్నానాలు ఆచరించడానికి వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడా కలగకుండా టీటీడీ ఇతర శాఖల సహకారంతో పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విజయవంతంగా ముగింపు చేసింది. తిరుమల నుండి అమ్మవారికి వచ్చిన అమ్మవారి సారే, పసుపుకుంకుమ కార్యక్రమంలో కుడా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్, భక్తులకు ఇక్కట్లు కలగకుండా స్వయంగా పర్య వేక్షణ చేసి తగుచర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ ఉదయం నుండే భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ ద్వారా భక్తుల రద్దీ ప్రదేశాలను తెలుసుకుని అధికారులకు సూచనలిస్తూ అవసరమైన చోట స్వయంగా వెళ్లి భక్తులను అదుపు చేసి భక్తులు పుణ్యస్నానానికి క్యూ లైన్లలో సులభంగా పుష్కరిణిలోకి చేరుకునే విధంగా ఏర్పాటు చేశారు. ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ పుణ్య స్నానం ఆచరించే భక్తుల రద్దీని ముందుగానే ఊహించి దానికి అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో భద్రతా ఏర్పాట్లు మొదలుకొని భక్తులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇతర జిల్లాల నుండి కూడా పోలీస్ సిబ్బందిని విధుల నిమిత్తం ఉపయోగించడం జరిగిందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలుచోట్ల హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేసి అక్కడనుండి నేరుగా పుణ్య స్నానం ఆచరించడానికి పుష్కరిణిలోకి పంపే విధంగా పోలీస్ శాఖ ఏర్పాట్లు చేసింది. పుణ్యస్నానం జరిగిన తర్వాత బయటకు పంపి తదుపరి హోల్డింగ్ పాయింట్‌లో ఉన్న భక్తులను పుణ్య స్నానానికి పంపడం వల్ల ఎక్కడ కూడా తొక్కిస లాట్లు, చిన్నఘటన కూడా జరగకుండా జరిగిందన్నారు. టీటీడీ, ఇతర శాఖల సమన్వయంతో ప్రశాంతంగా

మిగతా 2లో

## వైభవంగా పద్మావతి అమ్మవారి

# పంచమితీర్థం



### కనులవిందుగా సిరుల తల్లికి స్నపన తిరుమంజనం

### పద్మ పుష్కరిణి స్నానంతో తన్మయుత్వం చెందిన భక్తులు

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** పద్మావతి అమ్మవారు అవతరించిన పంచమి తిథిని పురస్కరించుకుని కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవారం పంచమీ తీర్థం(చక్రస్నానం) అశేష భక్తజనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. పద్మపుష్కరిణిలో స్నానం ఆచరించిన భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందారు. ఉదయం 7 నుండి 8గంటలవరకు పద్మావతి అమ్మవారు పల్లకిలో ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. అనంతరం అమ్మ వారికి ఆస్థానం నిర్వహించి ఉత్సవర్లను ఊరేగింపుగా పంచమీ తీర్థ మండపానికి వేంచేపు చేశారు.



**అమ్మవారికి శ్రీవారి కానుక**

పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం సందర్భంగా

మిగతా 8లో

## రెవెన్యూ సమస్యల పరిష్కారం చేయుటకే రెవెన్యూ సదస్సులు

### రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** శుక్రవారం నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామంలోని ప్రజలకు చెందిన రెవెన్యూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులలో పరిష్కార దిశగా అన్ని చర్యలు తీసుకొని ఫలవంతంగా నిర్వహించాలని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. వడమాలపేట మండలం కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తదితర సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 6వతేదీ నుండి వచ్చే నెల జనవరి 8వ తేదీ వరకూ 33 రోజులు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, మనం గమనిస్తే పీజిఆర్ఎస్ ఫిర్యాదులు అన్నిటిలో 60శాతం పైగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారని, సక్రమంగా నిర్వహించి సమస్యలు పరిష్కారానికిచర్యలు తీసుకోవాలని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలోని రెవెన్యూ సంబంధిత, భూములకు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో అధికారులు అందరూ గ్రామానికే వచ్చి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని వారి గ్రామంలోని



మిగతా 2లో

## రైతుల సమస్యల పరిష్కారానికే మీ భూమి-మీ హక్కు రెవెన్యూ సదస్సు

### రామచంద్రాపురం మండలం, కమ్మపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

### రెవెన్యూ సదస్సుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు



8 లో



## ఘనంగా హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం

### జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 62వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు శుక్రవారం ఉదయం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్న మీకు నా జోహార్లు అని తెలుపుకున్నారు. పోలీసు సిబ్బందితో పోలిస్తే హోంగార్డులకు ఎన్ని సౌకర్యాలు

మిగతా 2లో

## శ్రీవేలమురుగన్ డెవలప్, రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఆర్సీ రోడ్డులోని ఫణి థియేటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవేలమురుగన్ డెవలప్మెంట్ అండ్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఆ సంస్థ అధినేతలు ఎన్.రాజ్ కుమార్ రెడ్డి, ఎన్.కోటేశ్వర్రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో ఆధునాతన టెక్నాలజీ అనుగుణంగా సొంతింటి నెరవేర్చడంతో పాటు



అద్భుతమైన రీతిలో మన్నికైనా సుందరమైన గృహ నిర్మాణాలు అందించడమే లక్ష్యంగా తమ సంస్థ పని చేస్తుందని తెలిపారు. తమ సంస్థ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి కృష్ణయాదవ్, చిన్నంగారి రమణ, జేబీ.శ్రీనివాసులు, చిన్న బబు, సంజయ్, ఊకా విజయకుమార్, దంపూరి భాస్కర్, ఎడిపై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రణీత్, కిరణ్ రాయల్, రమేష్ యాదవ్, రాజారెడ్డి, మనోజ్, 16వ వార్డు అధ్యక్షుడు షరీఫ్ అతిథులుగా హాజరై సంస్థ ప్రతినిధులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధిలో 1. 36 లక్షలు రికవరీ

### కాసరం క్షేత్ర సహాయకుడు సస్పెన్షన్

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం



నిర్వహించిన ఉపాధి హామీ ప్రజా వేదికలో 1.36.298రూపాయలు రికకరీ చేశారు. ఉపాధి పనుల్లో నిబంధనలు ఉల్లంఘించిన కాసరం క్షేత్ర సహాయకుడు బాలసుబ్రహ్మణ్యంను సస్పెండ్ చేశారు. తొట్టంబేడు మండలంలో 17వ విడత సామాజిక తనిఖీ ఇటీవల నిర్వహించారు. ఇందుకు సంబంధించి నిర్వహించిన ప్రజావేదికకు ఎంపీడీవో సురేంద్రనాథ్ అధ్యక్షత వహించారు. ఈ వేదికకు డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్, ఏపీడీ ప్రేమ్ కుమార్, స్టేట్ రీసోర్స్ పర్సన్ వెంకయ్య, జిల్లా విజిలెన్స్ అధికారి శివయ్య తదితరులు విచ్చేశారు. మండలంలోని 27 పంచాయతీల్లో గత ఆర్థిక సంవత్సారానికి 7,12,84,262 నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈపనులపై సామాజిక తనిఖీ నిర్వహించగా పలుచోట్ల నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలిందన్నారు. కాసరం క్షేత్ర సహాయకుడు బాలసుబ్రహ్మణ్యం మస్టర్లలో ఒకే సంతకాలు ఉండడంతో పాటు కుటుంబ సభ్యులు పేర్లు కూడా ఉండడం గుర్తించామన్నారు. దీంతో ఆయను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజావేదికలో రూ.1,36,298 రికవరీ చేసినట్లు ఏపీవో సుజాత తెలిపారు. పెనాల్టీ రూ.45,098 విధించినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణ దార్శనికుడు అంబేద్కర్

### మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక

**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారు రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, దిక్సూచి అని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్పూర్తిగా తీసుకుని నేటి యువత దేశానికి ఉపయోగపడేలా సన్మార్గంలో నడవాలని అన్నిరంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్



మహనీయునికి మనం ఘననివాళి అర్పించగలమని నాయుడుపేట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక ఆధ్వర్యంలో మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైసీపీ నాయకులు పూలమాలలు వేని ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓట్టూరు కిషోర్‌యాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు ఈద రత్నశ్రీ,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కటకం జయరామయ్య,పేర్నాటి రాహుల్,పేట చంద్రారెడ్డి,బైన మల్లికార్జున్ రెడ్డి,కౌన్సిలర్లు షేక్ షబీర్ భాష,ధారా రవి,సాధు శాంతి,సరిత,కావేరి పాకం అశోక్,మున్సిపల్ ఆప్షన్స్ సభ్యులు చదలవాడ కుమార్,షేక్ రెహమతుల్లా,సాధు మోహన్, మిజూరు బాల, మునిరాజా, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దెబ్బతిన్నకాజ్ వేలను మరమ్మత్తులు చేపించాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** పెంగల్ తుఫాన్ తాకిడికి దెబ్బతిన్న కాజ్వేలను వెంటనే పూర్తి చేయాలని సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నియోజకవర్గంలోని దెబ్బతిన్న రోడ్లను, కాజ్వేలను పరిశీలించారు. అరుణానది ప్రవాహానికి దెబ్బతిన్న తిరువత్యం, తుంబురు, పాలమంగళం కాజ్‌వేలను సకాలంలో మరమ్మత్తులు చేపట్టి భవిష్యత్తులో సమస్యలు పునరావతం కాకుండా చూడాలని ఆయన కోరారు. కొత్తగా హైలెవెల్ కాజ్వేలను నిర్మించాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న కాజువేలను తిరుపతి



ఎంపీ గురుమూర్తి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనట్లు ఆయన చెప్పారు. దెబ్బతిన్న తిరువట్యం కాజ్‌వేను పిఆర్ అధికారులు ఇంతవరకు పరిశీలించకపోవడం శోచనీయమ న్నారు. రాజేష్ వెంట వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం

(మొదటిపేజీ తరువాయి)

ముగిసిందనీ, దీనికి భక్తుల నుండి కూడా సహకారం ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఇంకా ముందస్తు ప్రణాళిక లతో భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి



చేస్తామని అన్నారు. అమ్మవారి పంచమి తీర్థంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి భద్రత కల్పించి, విధులను నిర్వహించిన పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి అందరికీ పేరు పేరునా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ధన్యవాదాలు తెలిపారు.



## రెవెన్యూ సమస్యల పరిష్కారం చేయుటకే రెవెన్యూ సదస్సులు

(మొదటిపేజీ తరువాయి)

రెవెన్యూ సంబంధిత సమస్యలు ఉంటే అర్జీలు సమర్పించి పరిష్కారం పొందాలని సూచించారు. ఫ్రీహోల్డ్, రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగపడుతుందని, తహసీల్దార్, రెవెన్యూఇన్స్పెక్టర్, సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ, మండల సర్వేయర్,రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి, అవసరమైన చోట్ల అటవీ, దేవాదాయ శాఖ, వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈ అధికార బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని తెలిపారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఉదాహరణకు సర్వే, అడంగల్, 1-రికార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు



ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ రోజు మినహా మిగిలిన రోజులలో వచ్చే అర్జీలకు నిర్దేశిత రుసుములు చెల్లించాల్సి ఉంటుందని తెలి పారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందని, రసీదు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వెంఎల్ఏ గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చుక్కల భూములు, పట్టాల పంపిణీ లలో పలు అవకతవకలు జరిగాయని, బాధితులు సదరు అంశాలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మ్యూటేషన్, పేరు, విస్తీర్ణం సవరణలు తదితర అంశాల పరిష్కారం కొరకు ప్రజల వద్దకే అధికారులు వచ్చి పరిష్కార దిశగా చర్యలు చేపట్టడానికి గౌరవ ముఖ్యమంత్రి ఈ సదస్సులను నిర్వహించాలని ఆదేశించారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటి పట్టాలు ఉన్నవాళ్లు ఇల్లు తప్పక కట్టుకోవాలని సూచించారు. నరేగా కింద గ్రామంలో పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ జరీనా బేగం, ఎంపీడీవో శేషగిరిరావు, జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధనుంజయ నాయుడు, లక్ష్మీ ప్రసన్న మండల ప్రధాన కార్యదర్శి. డి హేమావతి, గ్రామ కమిటీ అధ్యక్షుడు.మోహన్, మంజు, రవి రెడ్డి. దాము.శివ రాయల్, చైతన్య, వేణు, ఆదేయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా భవనాలు ఆధునీకరణకు సహకారం అందివ్వండి

### టిటిడి చైర్మన్‌కు శాప్ చైర్మన్ వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధునీకరణ, హాకీ అకాడమీ పునరుద్ధరణకు టిడిపి నుంచి సహాయ సహకారాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు కోరారు. ఈ మేరకు శుక్రవారం టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు ను ఆయన కలిసి వినతి అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు విద్యార్థులకు క్రీడాకారులకు ఉపయోగకరంగా అభివృద్ధి చేసేందుకు తను అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.



## ఘనంగా హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం



(మొదటిపేజీ తరువాయి)

తక్కువ ఉన్నా కూడా కొన్ని సందర్భాల్లో వారి కంటే ఎక్కువ సేవ చేస్తున్నారు. ఈ విషయంలో తిరుపతి జిల్లా పోలీస్ శాఖ తరపున హోంగార్డులకు అభినందనలు తెలిపారు. ఇతర జిల్లాలతో పోలిస్తే తిరుపతి జిల్లాలో పని భారం అధికంగానే ఉంటుంది. ఇక్కడ ట్రాఫిక్ డ్యూటీలు, వివిఐపి బందోబస్తులు, బ్రహ్మోత్సవాలు ఇలా పలు రకాలుగా విధులు నిర్వర్తించాల్సి వస్తుంది మరియు పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత ఉండడం వల్ల వారితో సమానంగా హోంగార్డులు విధులను కూడా నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా కూడా ఎక్కడ కూడా రాజీ పడకుండా విధులు నిర్వహిస్తున్నందుకు మీకు నా ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో పలు విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన హోంగార్డులకు ప్రశంసా పత్రాలను సాయుధ దళ అధనపు ఎస్పీ అభినందించారు. పోలీస్ శాఖ చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలలో పోలీసులతో సమానంగా తమకు కల్పించి సముచిత స్థానం ఇస్తున్న జిల్లా ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత నూతన ఉత్సాహంతో ఎలాంటి కఠినమైన పరిస్థితులు నైనా ఎదుర్కొని సమర్థవంతంగా విధులు నిర్వహిస్తామని కంఠాపతంగా హోంగార్డులు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు.

**హోంగార్డు సంక్షేమ పథకాలు....** హోంగార్డుల సంక్షేమం మరియు వారి పిల్లల విద్యా, వైద్యం, కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ప్రభుత్వం, డీజీపీ అధ్యక్షతన హోంగార్డ్స్ ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో కొన్ని నిర్ణయాలను ప్రకటించినారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీలు చిరంజీవి హోమ్ గార్డ్స్, పోతులు రాజు ఆర్ఐ హోంగార్డ్స్, హోంగార్డ్స్ ఇంచార్జీలు, హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓడూరులో రెవెన్యూ సదస్సు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఓడూరు గ్రామంలో తహశీల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు. ముందుగా వారు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ఇచ్చే అర్జీలకు తప్పకుండా పరిష్కారం లభిస్తుందని,భూమిలేని నిరుపేదల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, గుండాల లీలావతి, శైలజ, భాస్కర్ రెడ్డి, పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, కీరవాణి, మునిశేఖర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ముత్యాలమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి నవీన్‌కుమార్, ఎస్సై సురేష్ బాబు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌కి కావలి బాలయ్య నివాళి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏరూరు గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి కులనిర్మూలన పోరాట సమితి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన కృషి వల్ల దళితులు, బి.సిలు మొదలగు నిమ్న జాతుల వారికి చేకూరిన ప్రయోజనాల గురించి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌కు మేయర్, కమిషనర్ ఘననివాళి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం దర్గా కూడలిలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ ఎస్.అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జీజెఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్న కేశవుల నాయుడు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మినీ గోకులం నిర్మాణాలు పూర్తి చేయాలి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు పంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న మినీ గోకులం నిర్మాణం డ్వామా పీడీ సివి శ్రీనివాస్ ప్రసాద్ పరిశీలించారు. మండలంలో 25మినీ గోకులాలు డిసెంబర్ 13వతేది లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు మినీ గోకులంతో పాటు కనీసం 25 సెంట్లకు తక్కువ కాకుండా ఫాడర్, పశువులు గడ్డి ఉపాధి హామీ పథకం ద్వారా గడ్డి పెంపకం చెప్పటితే పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చునని తెలిపారు.



# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు అని తహశీల్దార్ లోకనాథ పిళ్లై అన్నారు. శుక్రవారం ఎస్ఆర్‌పురం మండలం నెలవాయి రెవిన్యూలో గ్రామ సభలు నిర్వహించారు. 42గ్రామపరిధిలో రైతుల భూ సమస్యలు ఏదైనా ఉంటే గ్రామసభల ద్వారా ఫిర్యాదు చేస్తే వాటిని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే నెలవాయి రెవెన్యూలో 56 మంది రైతులు భూ సమస్యల మీద అర్జీలు సమర్పించారు. వాటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్ర మంలో సర్పంచ్ జయలక్ష్మి, ఆర్ఐ ప్రభాకర్ సర్వేయర్ రూత్ బేబీ, కంప్యూటర్ ఆపరేటర్ అజిత్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అందరివాడు, ఆదర్శప్రాయుడు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** బస్టాండ్ నందు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, మండల అధ్యక్షులు కొత్తపల్లిమణి, ఉపాధ్యాక్షులు రెడ్డి ప్రసాద్, జెనరల్ సెక్రటరీ నక్క సురేష్, యూత్ ప్రెసిడెంట్ ముకుంద, వైస్‌ప్రెసిడెంట్ మణి, సహాయ కార్యదర్శి ఆంజి, ప్రసాద్, గణపతి, మహేష్, చెడుగుట్లపల్లి రమేష్, ఆర్టిస్ట్ నరసింహులు, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్‌లో 68వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించారు. అందులో చౌడేపల్లి ఎస్సి బాలబాలికలు హాస్టల్ వార్డెన్స్ సురేష్ రెడ్డి, దీపారాణి ఘనంగా అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రెడ్డప్ప, కేవీపీఎస్ మండలఅధ్యక్షులు వాసు, బహుజన సేవా సమితి అధ్యక్షులు జయకృష్ణమూర్తి, శేఖర్ బాబు, రిపబ్లిక్ పార్ట్ ఆఫ్ ఇండియా పుంగనూరు నియోజకవర్గం అధ్యక్షులు కావలి పెద్దన్న, శ్రీనివాసులు దళిత నాయకులు శంకర, గోవిందు, గంగాధరం, సురేష్, వెంకటరమణలు పాల్గొన్నారు.



# నేడు ఎస్వీయూలో జాతీయ సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టెక్నాలజీ, ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఫర్ అకడమిక్ అండ్ పబ్లిక్ లైబ్రరీ ఎంపవర్మెంట్ అంశంపై ఎస్వియూ సెంట్రల్ లైబ్రరీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జాతీయసదస్సు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రొఫెసర్ కొంగర సురేంద్రబాబునాయుడు తెలిపారు. శనివారం 10గంటలకు సెనేట్ హాలులో సదస్సు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికీ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ద్రవిడ వర్సిటీ వీసీ దొరస్వామి, ఏపీ లైబ్రరీస్ అసోసియేషన్ అధ్యక్షులు కేసి కల్కురా, ఢిల్లీకి చెందిన డాక్టర్ నాగేశ్వరరావు, బెంగళూరుకు చెందిన డాక్టర్ ప్రసాద్ పాల్గొనున్నారు. వీరితోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు పరిశోధన రత్నాలను సమర్పిస్తారన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలను అడ్డుకొనేందుకే రెవెన్యూ సదస్సులు

## ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ




**డక్కిలి, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాలంలో జరిగిన భూ అక్రమాలను అడ్డుకొనేందుకే కూటమి ప్రభుత్వం రెవిన్యూ గ్రామ సభలకు శ్రీకారం చుట్టిందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామ కృష్ణ అన్నారు. శుక్రవారం డక్కిలి మండలం నాగవోలు గ్రామంలో జరిగిన రెవిన్యూ గ్రామసభలో ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలను సైతం భయబ్రాంతులను చేస్తూ రాష్ట్రంలో వైసీపీ నేతలు వేల ఎకరాలను కాబ్జాచేశారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు కోట్లు రూపాయలు విలువచేసే రెవిన్యూ, చెరువు ఫోరంబోకు, కాలువ పోరం బోకు భూములను సైతం వదలకుండా దోచుకున్నారని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఉన్న లోపాలను సరి దిద్ది నిజమైన లబ్దిదారులకు న్యాయం చేసేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వ ఎన్నికల మందు ఇచ్చిన హామీలో భాగంగా ల్యాండ్ రెవెన్యూ యాక్టును తీసుకు వచ్చిందన్నారు. ప్రజల ఆస్తిని కాపాడెందుకే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకొన్నారని చెప్పారు. ప్రభుత్వం భూములను కబ్జా చేసినా, ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను లాగేసుకొన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేసి పది నుంచి 14 ఏళ్ళు జైలు శిక్ష పడేలా చట్టం తీసుకు రావడం జరిగిందన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించే విధంగా చట్టం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, సర్వేయర్ రాజగోపాల్, డిప్యూటీ తహసీల్దార్ ప్రస న్న, అంగన్వాడీ ప్రాజెక్టు అధికారిణి, సంషాద్ బేగం, వీఆర్వో విజయ కుమార్, మాజీ జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, మండల టీడీపీ పార్టీ అద్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి ఆరికట్ల శ్రీరామ చెదిరి, జిల్లా తెలుగుయువత నాయకులు వేముల కిషోర్ నాయుడు, స్థానిక నాయకులు తిరుపాల్, గడ్డం చంద్రశేఖరరెడ్డి. రంగినేని రాజా, కిషోర్ నాయుడు

# క్రీడలతో మంచి ఆరోగ్యం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని పుత్తూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలరాజు చంద్రమౌళి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న దిలీప్, ఉదయ్ కుమార్, శ్రీనివాసులు అనే ముగ్గురు విద్యార్థులు వెంకటేశ్వర యూనివర్సిటీ ఫుట్బాల్ జట్టుకు ఎంపికయ్యారు. వెంకటేశ్వర యూనివర్సిటీ ఫుట్బాల్ జట్టులో భాగంగా పుత్తూరు విద్యార్థులు ఈనెల 21 నుండి 29వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో కాలికట్ అంతర విశ్వవిద్యాలయ క్రీడలు (సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్)లో పాల్గొంటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలరాజు చంద్రమౌళి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక జనాభా గల భారతదేశం క్రీడారంగంలో మాత్రం వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కోటేశ్వరయ్య, వ్యాయామ విభాగ అధ్యాపకులు బి.సూర్యబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్‌వర్ధంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ కూడలి వద్ద గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులతో కలిసి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారు రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, దిక్సూచి అని కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటియువత దేశానికి ఉపయోగపడేలా సన్మార్గంలో నడవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్, జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా బిసి సంక్షేమ అధికారి చంద్ర శేఖర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, వివిధ సంఘాల నాయకులు, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ

## దివ్యాంగుల సంక్షేమమే తమ పార్టీ లక్ష్యం
## టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి

**వాకాడు, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల సంక్షేమమే తమ పార్టీ లక్ష్యంగా, వికలాంగులకు అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని సందర్భంగా శుక్రవారం వాకాడు కొత్త దళితవాడలో ఉన్న భవిత పాఠశాలలో దివ్యాంగులకు



వినికిడి పరికరాలు, మూడుచక్రాల సైకిళ్లును పంపిణీ చేశారు. విజయ్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులో వివిధ రకాలుగా బాధపడుతున్న చిన్నారులకు దేవుడు ఆశీస్సులు ఉంటాయని, ప్రభుత్వం అనేక రకాలుగా ఆదుకుంటుందని, ఆ దిశలోనే మండల టిడిపి పార్టీ నాయకులంతా కలిసి దివ్యాంగుల అభివృద్దే కొరకు అండగా ఉంటామన్నారు.

మండల విద్యాశాఖ అధికారి నసీం అలి మాట్లాడు తూ దివ్యాంగులకు కోఆర్డినేటర్లుగా పనిచేస్తున్న సునీత, జగన్మోహన్ రావులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు, వారికి కావాల్సినటువంటి మైండ్ గేమ్‌తో సూచనలు, సలహాలు ఇచ్చి దివ్యాంగులకు మనోధైర్యం కల్పిస్తున్నారన్నారు. దివ్యాంగులకు దాతల సహకారంకు కోఆర్డినేటర్లు దివ్యాంగుల కోసం ముందుకు వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకుడు సన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, దివ్యాంగుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులకు 1184 అర్జీలు : కలెక్టర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6 నుండి జరుగుతున్న రెవెన్యూ సదస్సుల కార్యక్రమాల్లో భాగంగా తిరుపతి జిల్లా నందు ప్రజల ముంగిటకు అధికార యంత్రాంగం వచ్చి వారి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ, జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు రెవెన్యూ సదస్సులకు 1184 అర్జీలు అందాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ సదస్సుల ద్వారా మొదటి రోజు మొత్తం జిల్లాలోని 1051 రెవెన్యూ గ్రామాలకు గాను 45 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, భూ ఆక్రమణలు, 22ఎ కేసుల సమస్యలు 44 అర్జీలు, భూ సంబంధిత మరియు ఇతర సమస్యలకు సంబంధించి 1140 అర్జీలు వెరసి మొత్తం 1184 అర్జీలు వచ్చాయని, అందులో భూ సమస్యలు సంబంధించి 3, భూ సంబంధిత మరియు ఇతర సమస్యలకు సంబంధించి 26 అర్జీలు వెరసి మొత్తం 29 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని, మిగిలిన సమస్యలను కాల పరిమితి లోపల సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.

## స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయండి : కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేయించాలని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు స్మార్ట్ సిటీ ఎండి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన స్మార్ట్ సిటీ 36 వ బోర్డు మీటింగ్ జరిగింది. స్మార్ట్ సిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్ లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఇంజనీరింగ్ చీఫ్ మరియన్న డా. రామచంద్ర రెడ్డి, డా. రమాశ్రీ, పాల్గొన్నారు. బోర్డు మీటింగ్ లో గత బోర్డు మీటింగ్ నిర్ణయాలు, అకౌంట్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేయాలని అని అన్నారు. 85 శాతం పూర్తి అయిన పనులకు నిధులు విడుదల చేసి వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న వివిధ ప్రాజెక్ట్ ల పనులలో పురోగతి ఉండాలని తెలిపారు. నగరంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిర్మాణ పనులకు నిధులు విడుదల చేసి త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జిఎం. చంద్రమౌళి, ఈఈ బి. చంద్రశేఖర్, ఏఇకామ్ ప్రతినిధి బాలాజీ, డిఈలు, స్మార్ట్ సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో తెలంగాణ మంత్రి పొంగులేటి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల తెలంగాణ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదల ప్రభుత్వం కావాలని తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యానికి పట్టంగట్టారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిందన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాలు చల్లంగా ఉండేలా సఖ్యతగా ఉండేలా దీవించాలని శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఏపీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. దేవుని వద్ద అందరు సమానమే అన్నట్లు పరిపాలన సాగటం ఆనందంగా ఉందన్నారు. తిరుమలలో కంప్లైయింట్స్ బుక్స్ ఏర్పాటు చేసి భక్తుల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారని అన్నారు. ప్రసాదాల నాణ్యత, రుచి చాలా బాగుందని భక్తులు తెలుపుతున్నారని అన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం : జిల్లా కలెక్టర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, దిక్సూచిఅని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కొనియాడారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్ స్టేషన్ కూడలి వద్ద గల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశానికి ఆదర్శంగా నిలుస్తూ సన్మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మోహన్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా బిసి సంక్షేమ అధికారి చంద్రశేఖర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, వివిధ సంఘాల నాయకులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అంబేద్కర్ సేవలు ఆదర్శం : విసి ఉమా :** సమాజంలోని అసమానతలను తొలగించి మహిళలకు జరుగుతున్న అన్యాయాలు అవమానాలు వివక్షతలు పారద్రోలే అంబేద్కర్ భావితరాలకు ఆదర్శంగా నిలిచారని విసి ఉమా చెప్పారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని సెంటర్ ఫర్ అంబేద్కర్ స్టడీస్ కోఆర్డినేటర్ ప్రొ.ఐ.వి.లలిత కుమారి ఆధ్వర్యంలోడా.బి.ఆర్.అంబేద్కర్ మహాపరి నిర్వాణ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా వర్సిటీ ప్రొఫెసర్ ఇన్చార్జ్ వైస్ చాన్సలర్ వి ఉమా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజిని హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వాణి, కాత్యాయిని, అరుణ, ఇందిరా, సునీత, జీవన్ జ్యోతి, జయమాధురి, డాక్టర్లు సునీత తులసి మల్లేశ్వరమ్మ, బోధనా బోధనేతర సిబ్బంది, స్కాలర్స్ విద్యార్థినులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయాలు కాంగ్రెస్తోనే సాధ్యం:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు కాంగ్రెస్తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ అన్నారు. రాజీవ్ నగర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు. జ్యోతీశ్వర్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, నరేంద్రబాబు, తలారి గోపి, గోపి, మోహన్, టీ మణి, మహమ్మద్, షాజహాన్, మురళి, ఎన్.మణి, దినేష్ పాల్గొన్నారు.

**పీడిత వర్గాల పక్షపాతి అంబేద్కర్:** రాజ్యాంగ పీఠికలో స్వేచ్ఛ, సమానత్వం చేర్చి దేశంలో ప్రతి ఒకరు ప్రశ్నించే తత్వాన్ని నేర్పి ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించిన యోధుడు, పీడిత వర్గాల పక్షపాతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో, హరికృష్ణ యాదవ్, డాక్టర్ పుచ్చలపల్లి నాగరాజు ఉన్నారు.

**ఘనంగా అంబేద్కర్ వర్ధంతి:** ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక, సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమములో డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, పెనుబాల చంద్రశేఖర్, శాంతి ఆశ్రమం పీఠాధిపతులు వెంకట్ రెడ్డి, సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు ఓటేరు కిరణ్ కుమార్, లాయర్ చంద్రశేఖర్, యస్సి ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు లాయర్ లీలా కుమార్, కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, తిరుపతి ఉపాధ్యక్షులు సురేష్ నాయక్, బాలాజీ లు పాల్గొన్నారు.








## సమస్యల వలయంలో ఏకలవ్య గురుకుల పాఠశాల

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో కండ్రిక విద్యార్థులు సమస్యల సుడిగుండంలో కూరుకుపోయి ఉన్నారు. పట్టించుకోవలసిన విద్యాశాఖ అధికారులు. ప్రిన్సిపాల్ విద్యార్థులు తమ సమస్యలను రాతపూర్వకంగా ప్రిన్సిపల్ దృష్టికి తీసుకు వెళుతున్న కనీసం పట్టించుకోకపోవడం చెప్పుకోదగ్గ విషయం. విద్యార్థులకు రెండు నెలల్లో పరీక్షలు రాబోతున్న ఇప్పటికి సిలబస్ పూర్తి కావడం లేదు ఉపాధ్యాయులు చెబుతున్న సిలబస్ విద్యార్థులకు అర్థం కావడం లేదని వాపోతున్నారు. ఉత్తరప్రదేశ్. హర్యానా రాష్ట్రాల నుండి వచ్చినటువంటి ఉపాధ్యాయులకు విద్యార్థులకు భాష సమన్వయం లోపం పూర్తిగా కనిపిస్తుంది దీనితో ఉపాధ్యాయులు రెండు గ్రూపులుగా విడిపోయి విద్యార్థులను అడ్డం పెట్టుకొని వారిని పావులుగా వాడుకోవడం వల్ల ఈ సమస్య పదే పదే వస్తుంది. శాసన సభ్యులు పర్యటించినప్పటికీ ఇక్కడ సమస్యలు కొలిక్కి రాకుండా పోవడం గమనాహం ఎప్పటికైనా ఈ సమస్యపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు పులి శ్రీకాంత్ చందమామల కోటయ్య, కత్తి ధర్మయ్య, జనమాల గురవయ్య, విశ్రాంత ఉద్యోగులు సంఘ నాయకులు బావులూరు నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.



## క్లినికల్ ట్రయల్స్ రద్దు చేయడంతో ఏమైనా పర్యవసానాలు ఎదురావుతాయా

### - తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** విదేశాలలో ఆమోదించబడిన ఔషధాలు మన దేశంలో ఉపయోగించేందుకు క్లినికల్ ట్రయల్స్ రద్దు చేయడం వాస్తవమా అందువలన ఏవైనా పర్యవసానాలు ఎదురావుతాయా అని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి శుక్రవారం పార్లమెంటులో ప్రశ్నించారు. ఈ నిర్ణయం దేశంలో ఔషధ లభ్యత, స్థోమతపై ప్రభావం చూపుతుందా, ఎటువంటి పోస్ట్‌మార్కెట్ టెస్టింగ్ ప్రోటోకాల్, స్థానికంగా క్లినికల్ ట్రయల్స్ నిర్వహించకుండా భారతీయ మార్కెట్లో ప్రవేశపెట్టిన ఔషధాల భద్రత, సమర్థతను పర్యవేక్షించడానికి యంత్రాంగాలు ఏర్పాటు చేయబడే అవకాశం ఉందా అలా అయితే వివరాలు తెలుపగలరు అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ సమాధనం ఇస్తూ కొత్త ఔషధాలు క్లినికల్ ట్రయల్స్ (ఎన్.డీ.సి.టి ) రూల్స్ 2019లోని రూల్ 101 ప్రకారం, కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో సెంట్రల్ లైసెన్సింగ్ అథారిటీ (సిఎల్ఎ) లో క్లినికల్ ట్రయల్స్ మినహాయింపును పరిగణనలోకి తీసుకునే దేశాల పేర్లను పేర్కొంటూ 07.08.2024 తేదీన ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం కొత్త ఔషధాలలోని కొన్ని వర్గాల ఆమోదం, అనుమతి మంజూరు కోసం విచారణ ఎన్.డీ.సి.టి రూల్స్ 2019 యొక్క చాప్టర్ కింద క్లినికల్ ట్రయల్స్ నిర్వహిస్తోందని అన్నారు. ఇందులో యుఎస్, యుకే , జపాన్, ఆస్ట్రేలియా, కెనడా, యూరోపియన్ యూనియన్ దేశాలు ఉన్నాయని ఇందుకు సంబంధించి ఆర్డర్ కాపీ సి.డి.ఎస్.సి.ఓ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని తెలియజేశారు. కొత్త ఔషధాల, క్లినికల్ ట్రయల్స్ రూల్స్, 2019కి అనుగుణంగా కొత్త ఔషధాల ఆమోదంపై నిర్ణయం తీసుకోవడానికి, సురక్షితమైన మరియు ప్రభావవంతమైన కొత్త ఔషధాల యొక్క ముందస్తు యాక్సెస్‌ను మెరుగుపరచడానికి ఈ నోటిఫికేషన్ సిఎల్ఎ కి సహాయపడుతుందని పేర్కొన్నారు. కొత్త ఔషధాల క్లినికల్ ట్రయల్స్ నిబంధనల ప్రకారం 2019, కొత్త ఔషధాల నాణ్యత, భద్రత మరియు సమర్థతను నిర్ధారించడానికి సమర్పించిన డేటాను కఠినమైన మూల్యాంకన ప్రక్రియ ద్వారా, కేసు ఆధారంగా క్లినికల్ ట్రయల్‌ను మాఫీ చేయడం కోసం సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ కమిటీతో సంప్రదించి, సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ద్వారా అన్ని కొత్త మందులు ఆమోదించబడ్డాయని ఈ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.



## రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చే ప్రతి వినతికి జవాబు దారితనంగా ఉండండి : జేసీ

**యాదమరి, మేజర్ న్యూస్:** రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చే ప్రతి వినతికి జవాబుదారీతనంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి తెలిపారు. శుక్రవారం యాదమరి మండల పరిధిలోని కుక్కలపల్లి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. రెవిన్యూ సదస్సుకు వచ్చిన రైతులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 06 నుండి జనవరి 08 తేది వరకు 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలు, దారి సమస్యలు, డికెటి, మ్యుటేషన్, భూ దురాక్రమణ సమస్యలకు సంబంధించి వినతులు సమరించవచ్చునని రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఫ్రీ హెూల్డ్, మ్యుటేషన్, 22, డీకేటి,రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతుల స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేదని, ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి పరిష్కారం చూపుతుందన్నారు. భూ యాజమానుల వద్ద ఉన్న పత్రాల ఆధారంగా న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయి అధికారులు రైతులు ఇచ్చిన ప్రతి అర్జీకి రసీదులిచ్చి నిర్ణయిత సమయంలో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదమరి తాసిల్దార్ పార్థసారథి, డిప్యూటీ తాసిల్దార్ జయంతి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వీఆర్వోలు ,సచివాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కుంభాభిషేకంలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్

**శాంతిపురం, మేజర్ న్యూస్:** కుప్పం మండలం పైపాళ్యం పంచాయతీ చిన్న బొగ్గుపల్లి గ్రామంలో నెలకొని యుండు శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న తిమ్మరాయస్వామి (పెరు మాళస్వామి )ఆలయ మహా కుంభాభిషేక కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్టీసీ వైస్ చైర్మన్, కుప్పం నియోజకవర్గ ఇంచార్జి మునిరత్నం, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సతేంద్ర శేఖర్, రాష్ట్ర కార్యదర్శి గోపినాథ్ ,తెలుగు దేశం పార్టీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. నిర్వాహకులను, స్వామి వారి పూజలో పాల్గొన్న అందరిని ఆశీర్వదించారు.



## కార్మికుల భద్రతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- రాష్ట్ర కార్మిక, పరిశ్రమలు, బాయిలర్స్, ఈఎస్ఐ ఆరోగ్య సేవల శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** కార్మికుల భద్రతే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక, పరిశ్రమలు, బాయిలర్స్ మరియు ఈఎస్ఐ ఆరోగ్య సేవల శాఖామాత్యులు మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ నందు సేఫ్టీ వెల్ఫేర్ ఆఫ్ వర్కర్స్, ఇతర అంశాలు, పరిశ్రమల శాఖపై కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తో కలిసి మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. పరిశ్రమల యాజమాన్యం, కార్మికులు తమకు రెండు కళ్ళులాంటివన్నారు. భద్రత పట్ల పరిశ్రమల యాజమాన్యాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ కు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కార్మికుల భద్రత, సంక్షేమం, ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. తాను ఈ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి సుమారు 6 నెలలు సమయం అవుతున్నదని, ఈ ఆరు నెలల



సమయంలో తన శాఖలోని, వివిధ విభాగాల పనితీరు మదింపు వేసుకుని, జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ ఈ రోజు తిరుపతికి రావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ లేబర్ కమిషనర్ బాలు నాయక్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, రామకృష్ణ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివ శంకర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, ఓంకార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ చిన్న లాలప్ప, బాయిలర్ ఇన్స్పెక్టర్, వరప్రసాద్, ఈఎస్ఐ అధికారులు, పరిశ్రమలు మరియు ప్రమాదకరమైన పరిశ్రమల యాజమాన్య సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు పంటల బీమా నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రబీ 2024-25 సంవత్సరానికి వరి, వేరుశనగ పంటలు వేసిన రైతులు పంటల బీమా నమోదు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని జిల్లా జాయింట్ శుభం బన్సల్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ర రావు, ఫ్యూచర్ జనరలి ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధుల తో పంటల బీమా పురోగతి పై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ 2024-25 సంవత్సరానికి వరి, వేరుశనగ పంటలు వేసిన రైతులు పంటల బీమా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి అని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. పంటలకు బీమా పొందడానికి, రుణం తీసుకున్న రైతులు బ్యాంకుల ద్వారా మరియు ఇతరులు మీ సేవా సెంటర్ల ద్వారా చెల్లించి పంటల బీమా పక్రీయ నమోదు చేసుకోవాలని అన్నారు. రైతుల పంటల బీమా నమోదు గురించి రైతులకు రెవెన్యూ సదస్సులు, రైతు భరోసా కేంద్రాలు, బ్యాంకులు, భీమా కంపెనీల ద్వారా విస్తృత అవగాహన కల్పించేలా వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన (PMFBY) తిరుపతి జిల్లా లో ఈ పథకం కింద వరి, వేరుశనగ పంటలు రబీ కాలానికి ఎంపిక చేశారన్నారు. వరి పంటకు- బీమా మొత్తం: రూ.42000, ఎకరానికి. రైతు కట్టవలసిన ప్రీమియం సొమ్ము రూ.630, (బీమా



మొత్తం లో 1.50%), వేరుశనగ పంటకు- బీమా మొత్తం: రూ.30000 ప్రీమియం సొమ్ము రూ.450 (బీమా మొత్తంలో 1.50%) రైతులు ప్రీమియం చెలించవలసిన చివరి తేదీలు వేరుశనగ పంటకు ఈనెల 15వ తేదీ నుంచి 31వ తేదీ. పంట రుణం తీసుకోనటువంటి రైతులు, కామన్ సర్వీస్ సెంటర్(CSC) ద్వారా లేదా స్వయంగా NCIP పోర్టల్ నందు నమోదు చేసుకోగలరు.

**దీనికి కావలసిన పత్రాలు:**

1.ఆధార్ కార్డ్ 2. పట్టాదారు పాసు పుస్తకం 3. కౌలు రైతులు ఐతే సి.సి.ఆర్.సి. పత్రం 4. రైతు సేవా కేంద్రం నందు పని చేసే వ్యవసాయ సిబ్బంది జారీ చేసే పంట సాగు ధ్రువీకరణ పత్రం, రైతు డిక్లరేషన్ 5. మొబైల్ నెంబర్ 6.రైతు యొక్క సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ మొదట పేజీ కాపీ . ఈ కార్యక్రమంలో ఎల్ డి ఏం విశ్వనాథరెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అధికారి దశరద రామిరెడ్డి, ఏవో సరళ పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు

**- కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం గోరివిమాకులపల్లిలో గ్రామ సభలకు హాజరైన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్**
**- భూ యజమానులకు భూ హక్కు పై భరోసా**
**- ప్రధానంగా రీ సర్వే ద్వారా నష్టపోయిన వారి సమస్యలకు పరిష్కారం - ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ**
**- 33 రోజులపాటు రెవెన్యూ సదస్సుల నిర్వహణ**
**- ప్రతి వినతికి రశీదు పొందండి : జిల్లా కలెక్టర్**

**శాంతిపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఎం ఎల్ సి కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం రామకుప్పం మండలం గొరివిమాకులపల్లె గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ప్రభుత్వ విప్ , ఎమ్మెల్సీ తో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం,కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, కుప్పం ఆర్డిఓ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూలి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ నెల 06 నుండి జనవరి 08 వరకు గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం గొరివిమాకులపల్లి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామ సభలకు ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రధానంగా గతంలో రీసర్వేలో భాగంగా జరిగిన అవకతవకల ద్వారా నష్టపోయిన భూ యజమానులకు న్యాయం చేకూరుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 06 నుండి జనవరి 08 తేది వరకు 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలు, దారి సమస్యలు, డికెటి, మ్యుటేషన్, భూ దురాక్రమణ సమస్యలకు సంబంధించి వినతులు సమరించవచ్చునని రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఫ్రీ హెూల్డ్ , మ్యుటేషన్, 22, డీకేటి,రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతుల స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేదని, ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి పరిష్కారం చూపుతుందన్నారు.రెవెన్యూ అంశాలకు సంబంధించి పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులతో పాటు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కూడా వినతులను సమర్పించవచ్చున్నారు. సచివాలయంలో విలేజ్ అసిస్టెంట్, విఆర్ఓ ల ద్వారా తమ భూమికి సంబంధించి వివరాలను అడిగి తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం తహసిల్దారు బాబు, ప్రజా ప్రతినిధులు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో ప్రముఖ తెలుగు పాప్ గాయని స్మిత



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ప్రముఖ తెలుగు పాప్ గాయని స్మిత దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి



**తిరుమల, మేజర్ న్యూస్:** టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు తెలుగు ప్రజలపై ఉండాలని... ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి మెరుగు పడేలా ఆ దేవదేవుని చల్లని చూపు రాష్ట్రంపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంకు ఆహ్వానం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంకు ప్రజాప్రతినిధులు, పూర్వవిద్యార్థులు, విద్యావేతలు, స్వచ్ఛంద్దసేవ సంస్థల ప్రతినిధులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు పాఠశాల విద్య కమిటీ చైర్మన్ సురేష్, ప్రధానోపాధ్యాయులు జ్ఞాన ప్రసాద్, ఉపాధ్యాయులు కమరాజు, వెంకటేష్ అందచేశారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంబేద్కర్ 68 వ వర్ధంతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా మండల విద్యా శాఖాధికారి బాబ్జి హాజరయ్యారు. ముందుగా ఆయన పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, రామయ్య, తులసీరామ్, జయబాల్, రాజేంద్ర, కృష్ణమూర్తి, గ్రంధాలయ లైబ్రరీయన్ చంద్ర పాల్గొన్నారు.

## లక్ష్మీపురం దళితవాడలో శ్మశాన వాటిక ఆక్రమణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆలత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న లక్ష్మీ పురం దళితుడలో దళితుల శ్మశాన వాటిక 3: 30 సెంట్లు స్థలం ఉంది. ఈ భూమిలో రెండు ఎకరాలు భూమిని చుట్టుపక్కల రైతులు ఆక్రమించుకొని వివిధ రకాల పం టలు పండించుకుని సాగు చేసుకుంటు న్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి శ్మశాన వాటిక ఆక్రమించిన వారిని సర్వే నిర్వహించి ఆక్రమణ తొలగించాలన్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ లో ఉన్న కిచ్చిగాడు గుంట స్మశాన వాటికలు ఆక్రమించుకున్నారు. వీటిని కూడా సర్వే నిర్వహించి ఆక్రమం తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## ప్రారంభమైన రెవెన్యూ సదస్సు

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అక్కంపేట గ్రామంలోని కాసిం గాడు కండ్రిగ లో శుక్రవారం తడ తహసిల్దార్ శరత్ బాబు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు . ఈ సదస్సులో గ్రామం లోని పలు సమస్యలపై 15 అర్జీలు ప్రజల వద్ద తహశీల్దార్ స్వీకరించారు. ముఖ్యంగా 11 అర్జీలు భూమి సర్వే కోసం రాగ 1అర్జీ లాండ్ కాంపిజేషన్ 3 అర్జీలు మ్యుటేషన్ మరియు కరప్షన్ కొరకు వచ్చిన అర్జీలను తాసిల్దార్ స్వీకరించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.




## భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం

**పెనుమూరు, మేజర్ న్యూస్:** భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ముఖ్య లక్షమని పెనుమూరు తహసిల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్ర వారం పెనుమూరు మండలంలో గుంటుపల్లి పంచాయతీలో ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల ఆరో తేదీ నుండి వచ్చేనెల 8వ తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులను మండలంలోని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటిరోజు పెనుమూరు మండలంలోని గుంటిపల్లి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామం నుండి సుమారు 23 అర్జీలు వరకు భూ సమస్యపై ఫిర్యాదులు అందాయన్నారు. త్వరలోనే ప్రభుత్వం భూ రీ సర్వే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు భూ రికార్డులను పరిశీలించుకోవాలన్నారు. భూ సమస్యలపై వస్తున్న అర్జీలను స్పందించే స్థానిక వీఆర్వోలు రైతులకు అందుబాటులో సమస్య పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. మండలంలోని రెవెన్యూ అధికారులు నాకు తప్పనిసరిగా హాజరు అవ్వాలని ఎవరికి ఎలాంటి ఉపేక్ష ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పలు శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే ఎన్. నెలవల

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** మున్సిపాలిటి పరిధిలోని మన్నారు పోలూరు గ్రామ సచివాలయం నందు సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలకు అందుబాటులో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ స సదుస్సులకు ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా, ఎన్. విజయ్ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న వట్ర పాలెం, పడమటి కండ్రిగ, మన్నారు పోలూరు గ్రామస్తులు నుంచి అర్జీలను స్వీకరించారు. అంతే కాకుండా ఈ రెవిన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వనియోగం చేసుకో వలన్నారు. ఈ కార్య క్రమంలో సూళ్లూరుపేట తహసిల్దార్ నరసింహరావు, మున్సిపాలిటి కమిషనర్ కె. చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహద పడతాయని రెవెన్యూ సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మండలం లోని వెంగమాంబపురం, పండ్లూరు గ్రామాల్లో తహశీల్దార్ మాగర్ల రాజేంద్ర ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు గ్రామస్తులు, రైతులు వివిధ సమస్యలపై అధికా రులకు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాగర్ల రాజేంద్ర మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపే విధంగా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఎం రాజేంద్ర అన్నారు.గ్రామంలోని ప్రజలకు చెందిన రెవెన్యూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులలో పరిష్కార దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలురెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు సర్వే, అడంగల్, 1-బి రికార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం,మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను మండల ప్రజల సద్వినియోగం చేసుకొని తమ భూములకు సంబంధించి పూర్త హక్కులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఎల్లసిరిలో 10 మద్యం బాటిళ్లు స్వాధీనం

**వాకాడు, మేజర్ న్యూస్:** చిట్టమూరు మండలం ఎల్లసిరి గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఏ వెంకటేశ్వర్లు ఇంటివద్ద 10 మద్యం బాటిళ్లను వాకాడు ఎక్సైజ్ సీఐ ప్రసాద్, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వారి బృందంతో వెళ్లి దాడి చేసి పట్టుకున్నారు. శుక్రవారం చిట్టమూరు మండలం ఎల్లసిరి గ్రామంలోని వాకాడు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ప్రసాద్, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమాచారంతో బృందంతో వెళ్లి ఏ వెంకటేశ్వర్లు వద్ద 10 మద్యం బాటిల్లను పట్టుకొని, ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ రాధాకృష్ణ, రాజయ్య, పి వెంకటేశ్వర్లు, రమణయ్య, పోలయ్య, జై చంద్ర తదితరులు ఉన్నారు.



## సేవకు దక్కిన గౌరవం - జూలియన్ రాజు




రేణిగుంట, మేజర్‌న్యూస్: మదర్ తెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రంలో ఉత్తమ సేవలు అందించిన వారికి మదర్ తెరిసా సేవ రత్న అవార్డులు ఇచ్చి సత్కరించారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజుకు మదర్ తెరిసా ఫౌండేషన్ చైర్మన్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి,చిత్త గిరిప్రణీత్ రెడ్డి చేతుల మీదుగా మదర్ తెరిసా సేవా రత్న అవార్డును బహూకరించి ఘనంగా సత్కరించారు. అంబేద్కర్ చదువు చదివించు పోరాడు అన్న మాటలనే స్ఫూర్తిగా తీసుకొని తాను సేవా కార్యక్రమాల్లో ముందుకెళుతున్నట్లు తెలిపారు.

## రెవెన్యూ సదస్సులో భాగస్వామ్యం కండి

**పెళ్లకూరు. మేజర్ న్యూస్:** భూ సమస్యల పరిష్కారం కొరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రతి ఒక్క రైతు రెవెన్యూ సదస్సులో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ ఎస్. ద్వారకానాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాలచూరు సచివాలయం నందు ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులు రెవెన్యూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులలో పరిష్కార దిశగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్వే, అడంగల్, 1-బి రికార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం,మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి,గ్రామ రెవిన్యూ అధికారి భూధనం రమేష్, మండల డిప్యూటీ సర్వేయర్ పూజిత, గ్రామ సచివాలయ సర్వేయర్ సూర్య నారాయణ,విఆర్ ఏ లక్ష్మి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, నాయకులు సిద్దలయ్య నాయుడు, అక్కరపల్లి గోపాల్ రెడ్డి, అక్కర పల్లి మాధవ్ రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు జనసేన నాయకుల నివాళులు

**కేవీబీపురం, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ ఇంచార్జి వినుత కోటా ఆదేశాలు మేరకు అంబేద్కర్‌కి ఘన నివాళి అర్పించిన జనసేన నాయకులు జనసైనికులు. నియోజకవర్గం జనసేన ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు తోట గణేష్ తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్ర శేఖర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, గరిక సురేష్, దినేష్ గంధం శ్రీనివాసులు డుమ్ము రాయల్ హేమంత్ జనసైనికులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ. జనసేన పార్టీ. సిపిఎం. సిపిఐ దళిత సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి సమక్షంలో ఆర్టీసీ కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీముల్లా. సుబ్బరామయ్య, ఆంటోనీ. ధన కుమార్. ఆన్సర్. చందు. పురుషోత్తం. చంద్రమౌళి. బద్రి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కి జనసేన నాయకులు ఘన నివాళిఅర్పించారు. నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి వినుత కోటా ఆదేశాలు మేరకు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన ఐటీ కోఆర్డినేటర్ కావలి. శివకుమార్. శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు తోట గణేష్. తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్ర శేఖర్. పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి. గరిక సురేష్. దినేష్. గంధం శ్రీనివాసులు. డుమ్ము రాయల్. హేమంత్ జనసైనికులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మండలం ఉరందురు గ్రామంలో దళిత నాయకుడు రంగయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## డ్రగ్ డెవలప్మెంట్ ట్రాన్సలేషనల్ రీసెర్చ్ సదస్సు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో రెండు రోజులు జరిగే రీసెంట్ ట్రెండ్స్ ఇన్ డ్రగ్ డెవలప్మెంట్ అండ్ ట్రాన్సలేషనల్ రీసెర్చ్ అనే అంతర్జాతీయ సదస్సు శుక్రవారం మహిళా వర్సిటీ లోని సవేరా గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వైస్-చాన్సలర్ వి.ఉమా హాజరై డ్రగ్ డెవలప్మెంట్ పరిశోధన దాని క్లినికల్ అప్లికేషన్స్ ప్రాధాన్యతను వివరించే మార్గ దర్శక ప్రసంగం అందించారు. గౌరవ అతిథిగా ప్రొఫెసర్ ఎన్ రజిని పాల్గొని ఔషధ పరిశోధనను ప్రోత్సహించడంలో ప్రపంచవ్యాప్త ఆరోగ్య సంరక్షణ సవాళ్లను పరిష్కరించడానికి కొత్త పరిష్కారాలను ఉత్పత్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యు ఎస్ ఏ యూనివర్సిటీ ఆఫ్ ది పసిఫిక్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ ఆడ్జంక్ట్, విజిటింగ్ ప్రొఫెసర్ డాక్టర్ డిఆర్ కృష్ణ ముఖ్య వక్తగా పాల్గొని నూతన డ్రగ్ డెవలప్మెంట్ ట్రాన్సలేషనల్ రీసెర్చ్ ట్రెండ్స్‌పై తన ప్రసంగాన్ని అందించారు. సార్ ఫార్మా ఫోరం సౌత్ ఈస్ట్ ఏసియా రీజినల్ అధ్యక్షులు డాక్టర్ పివి నారాయణ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని ఔషధ సవాళ్లను పరిష్కారం, ఔషధ పరిశోధనను ముందుకు తీసుకెళ్లడంలో ప్రపంచవ్యాప్తంగా సహకారం ప్రాధాన్యతను వివరించారు. ఐపిటిసిఓఎన్ ప్రొఫెసర్ ఆర్ నాగరాజు పాల్గొని ఔషధ పరిశోధనలో ఉన్న కొత్త ఆవిష్కరణల ప్రాధాన్యతను గురించి వివరించారు. హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ టెక్నాలజీ కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ జోష్నా రాణి ఔషధ పరిశోధనలో కొత్త దిశలను తెచ్చేందుకు ప్రపంచ ఆరోగ్య సవాళ్లను అధిగమించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఐపిటిసిఓఎన్ కార్యదర్శి, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ టెక్నాలజీ ఫ్యాకల్టీ సభ్యురాలు ప్రొఫెసర్ ఎం.విద్యావతి పాల్గొని నెట్‌వర్కింగ్ చేసే అవకాశాలను సృష్టించడంలో దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు, పరిశ్రమ వృత్తిపరులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## త్వరలో అందుబాటులోకి క్రికెట్ మైదానం : శాప్ చైర్మన్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నూతనంగా నిర్మాణం అవుతున్న క్రికెట్ మైదానం అన్ని పనులు పూర్తిచేసుకుని త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమని రవి నాయుడు అన్నారు. స్మార్ట్ సిటీ నిధులతో గొల్లవాని గుంట ప్రాంతంలో నిర్మిస్తున్న క్రికెట్ మైదానం, పెవిలియన్ బిల్డింగ్ ను డిఎస్డివోతో కలిసి శాప్ చైర్మన్ సందర్శించి జరుగుతున్న నిర్మాణ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్మార్ట్ సిటీ అధికారులను సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడ నాణ్యత లోపాలు లేకుండా పరిశీలిస్తూ క్రీడా మైదానాన్ని అన్ని అంగులతో పిచ్చిది త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని డిఎస్డిఓ ను ఆదేశించారు.

## రైతుల భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రైతుల భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు అని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం సురేంద్ర నగరం పంచాయతీ కేంద్రంలో జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మండల తహసీల్దార్ నాగరాజు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు, మండల సర్వేర్ బాబు, ఆర్ ఐ కిరణ్ కుమార్, విఆర్ఓ తేజ, సబ్ రిజిస్ట్రార్ సత్య ప్రసాద్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుగ్గా నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే డాక్టర్ వి .ఎం.థామస్ ఆదేశాల మేరకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల రాయ్ యాదవ్, పంచాయతీ యూనిట్ ఇంచార్జి మేళం రవి యాదవ్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుగ్గా నిర్వహించారు. స్థానిక బూత్ నంబర్ 87 లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలి వచ్చి సభ్యత్వ రుసుం చెల్లించి సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి రవి యాదవ్, మండల ఉపాధ్యక్షులు సోమ శేఖర్,87 బూత్ కన్వీనర్ షేక్.సందాని బూత్ కన్వీనర్ హరి,మండల డేటా అబ్జర్వర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## కార్ల దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్



**పలమనేరు మేజర్‌న్యూస్ :** కార్ల దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు పలమనేరు సబ్ డివిజన్ డిఎస్పి ప్రభాకర్ కథనం మేరకు వివరాలు ఇలా.... చెడు వ్యసనాలకు బానిసై కార్ల దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని పలమనేరు పోలీసులు అరెస్ట్ చేశారు. పలమనేరు పట్టణానికి చెందిన సుబ్బన్న జోయల్ ట్రావెలింగ్ ఏజెంట్ గా పనిచేస్తూ కార్ ఓనర్ల తో పరిచయాలు పెంచుకున్నాడు. ఓనర్ల కు నెలకు కొంత డబ్బులు ఇస్తూ వారి వాహనాలను బాడుగలకు పంపేవాడు. చెడు వ్యసనాలకు బానిస అయి ఓనర్లకు తెలీకుండా వారి కార్లను కుదువ కు పెట్టడం వంటి పనులు చేయడమే కాకుండా అతని వద్ద ఉన్న సెకండ్ కీతో కార్లను దొంగిలించి అమ్మకాలు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. ఓనర్లు ఇచ్చిన పిర్యాదుతో విచారణ చేపట్టిన పలమనేరు పోలీసులు సుబ్బన్న జోయల్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అతని వద్ద ఉన్న 11 కార్లను సీజ్ చేశారు. సీజ్ చేసిన కార్ల విలువ 60 లక్షలు ఉంటుందని డిఎస్పీ ప్రభాకర్ తెలిపారు. ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పలమనేరు పోలీసులను డిఎస్పీ ప్రభాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలోఇప్పుడు సిఐ నరసింహారాజు, గంగవరం సిఐ ప్రభాకర్, ఎస్సై స్వర్ణ తేజ,హెడ్ కానిస్టేబుల్ సురేంద్ర,ఏ ఎస్ ఐ శ్రీనివాసులు, సారధి, అల్లావుద్దీన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను జనసేన కొనసాగిస్తుంది



**గూడూరు, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను జనసేన పార్టీ కొనసాగిస్తుందని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు తెలిపారు. డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి జనసేన నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తీగల చంద్ర శేఖర్ రావు మాట్లడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేసి, దేశంలో అసమానతలు రూపుమాపేందుకు భారత రాజ్యాంగాన్ని రచించిన సమరయోధుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఉన్నతమైన ఆశయాలు, అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందే విధంగా పని చేస్తున్న సిఎం చంద్రబాబు నాయడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ బాటలో పయాణిస్తూ అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు చేరవేసే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్ర్యమంలో పిఓసి మోహన్, జనసేన ప్రధాన కార్యదర్శులు నాగార్జున, వంశీ కృష్ణ, సాయి కిరణ్, మనోజ్ కుమార్, మధుసుదన్ రావు,శ్రీను, సుబ్రమణ్యం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు అంబేద్కర్ ఆదర్శం: సిఎండి





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావితరాలకు ఆదర్శనీయమని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. ఎస్ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ప్రాజెక్ట్ (ఎఫ్ఎసి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్, ఫైనాన్స్(ఎఫ్ఎసి) వై. లక్ష్మీనరసయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, డి.ఎస్.వరకుమార్, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, కె.ఆదిశేషయ్య, పి.హెచ్. జానకిరామ్, జనరల్ మేనేజర్లు మురళి, సురేంద్ర రావు, శ్రీకాంత్, వెంకటరాజు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జయరామయ్య, సుబ్రమణ్యం పాల్గొన్నారు.



**ప్రపంచానికే దార్శినికుడు అంబేద్కర్: బిజెపి...**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓ కులానికి మతానికి నాయకుడు కాదని, ఆయన ప్రపంచానికే దార్శినికుడని బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి మల్లారపు రవి ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిజెపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, చంద్రబాబు యాదవ్, జయరాం, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, విద్వాన్ కస్పా పద్మనాభం, చిత్రపు హనుమంతరావు, దీపక్ యాదవ్, చెన్నూరు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

**అంబేద్కర్ మార్గంలో నడవాలి : విసి..**

ప్రతి వ్యక్తి రాజ్యాంగాన్ని అనుసరిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గంలో నడిచి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ.జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఎన్ ఎస్ యు రిజర్వేషన్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం అకాడమిక్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అలాగే చీఫ్ వార్డెన్ ప్రొ.పి.వెంకటరావు, రిజర్వేషన్ సెల్ చైర్ పర్సన్ డా.జె.బి.చక్రవర్తి, ఒబిసి సెల్ లైజన్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఎ.సచ్చిదండమూర్తి, ఎస్టీ సెల్ లైజన్ అధికారి డా.రాజేష్ మీనా, ఏపీఆర్వో డా.కనపాల కుమార్, అధ్యాపకులు డా.జె.రాధాకృష్ణ, డా.బి.రమేష్, డా.దిలీప్ మిశ్ర, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.

**అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయుడు....**

రాచరిక వ్యవస్థ కాలంలో అట్టడుగు స్థాయి నుంచి వయ ప్రయాసలను ఎదుర్కొని విద్యావేత్తగా ఉన్నత స్థాయికి ఎదిగి రాజ్యాంగ నిర్మాతగా పేరుందిన అంబేద్కర్ ఎప్పటికీ ఆదర్శనీయుడని, ఆయన అడుగుజాడల్లో యువత ముందుకెళ్లాలని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు అన్నారు. శుక్రవారం ఎస్వీయూలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వర్సిటీ ఎస్సీ ఎస్టీ బీసీ లైసెన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్, వర్సిటీ ప్రిన్సిపాల్స్, డీన్స్, అధ్యాపకులు చెంద్రాయుడు, మురళీధర్, కేటీ రామకృష్ణారెడ్డి, సుధారాణి, సుధాకరయ్య, నరసింహులు, పిసి వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, పాకనాటి హరికృష్ణ, పత్తిపాటి వివేక్, ఆదిశేషయ్య, ఎస్సీ ఎస్టీ విద్యార్థి పరిశోధక అధ్యక్షుడు మురళి, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఆత్మస్థైర్యంతో వికలత్వాన్ని జయించవచ్చు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** దివ్యాంగులమని దిగులు పడాల్సిన అవసరం లేదని, ఆత్మస్థైర్యంతో వికలత్వాన్ని ప్రపంచంలో ఎంతోమంది దివ్యాంగులు అద్భుతాలు సృష్టించి ప్రపంచ రికార్డులు నెలకొల్పారని కెనరా బ్యాంకు ఏజీఎం నాగరాజరావు అన్నారు. రాష్ట్రీయ సేవా సమితి, దివ్యాంగుల పొదుపు సంఘాల సభ్యులు, వికాస్ విహార్ విద్యార్థులు కరకంబాడి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు సంయుక్త ఆధ్వర్యంలో రాస్ సేవా నిలయంలో అంతర్జాతీయ విభిన్న ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంకు ఏజీఎం నాగరాజరావు విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా దివ్యాంగులు విద్యార్థుల వేషధారణలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం నిరుపేదలకు రెండు చక్రాల సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతికర్రలు, దుప్పట్లు, లాంగ్ హాండ్ స్టిక్స్, పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కెనరా బ్యాంకు మేనేజర్ ఉమాపతి, పొదుపు సంఘాల ప్రాజె క్టు డైరెక్టర్ నాగరాజు, వికాస్ విహార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై యువరాజ్, వికాస్ విహార్ రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, డిఎంఆర్ సిబ్బంది, నాగేశ్వర్ రావు, బాలాజి, మాధవి, భ్రమరాంబిక సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యలపై 24 ఫిర్యాదులు



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రెవెన్యూ గ్రామసభలో 24 మంది రైతులు భూ సమస్యలపై ఫిర్యాదు చేసినట్లు తహసీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం బండకింద పల్లి గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. రైతులు భూములను ఆన్లైన్ చేయడం, భూ సర్వే చేయడం, వివాదాలు ఉన్న భూములను పరిష్కరించడం, పేదల అనుభవంలో ఉన్న భూములను డీకేటీ పట్టాలు ఇవ్వడం వంటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇచ్చిన ఫిర్యాదులపై రెవెన్యూ ఇన్స్పెక్టర్‌తో కలసి విచారణ చేసి రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ లోకేష్, వీఆర్ఓ ముబారక్, సర్వేయర్ వెంకటరమణ, మానస, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు నెరవేరుద్దాం



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** అంబేద్కర్ ఆశ యాలను నెరవేరుద్దామని ప్రముఖ సంఘ సేవకులు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి పిలుపునిచ్చారు. కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి కలవగుంట భరత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునిచంద్ర, బాలు, చంద్ర, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**పలమనేరు మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని పద్మ శ్రీ సర్కలు వద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత ఆయన మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరి, నాగరాజ్, నాగరాజా, కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడు, సుధాకర్, ఖాజా, చిన్ని, మదన్, మురళి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చే ప్రతి అర్జీ పరిష్కరిస్తాం..



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులో వచ్చే ప్రతి అర్జీని 45 రోజుల పరిష్కరిస్తామని తిరుపతి అర్బన్ రెవెన్యూ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నగరంలోనే కచ్చపి స్టేడియంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఆమె మాట్లాడుతూ ఫస్ట్ రోజున దాదాపుగా 20 అర్జీలు పైగా వచ్చాయని అందులో ఎక్కువ భూ సమస్యలకు సంబంధించినవి ,కొన్ని రేషన్ కార్డులు కావాలని అర్జీలు పెట్టుకున్నారని ప్రతి ఒక్క అర్జీకి పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో అధికారులు, స్థానిక రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా పద్మావతి అమ్మవారి పంచమీ తీర్థం





(మొదటిపేజీ తరువాయి)

వేంకటేశ్వర స్వామి వారు కానుకలు పంపారు. రూ.1.11కోట్ల విలువ చేసే 3 కేజీల బరువు గల బంగారు పాండియన్ కిరీటం, డైమండ్ నక్లెస్, రెండు డైమండ్ గాజులు, డైమండ్ కమ్మల జత, బంగారు గజలక్ష్మి పథకం సారెతో పాటు తిరుపతి పురవీధులలో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి అలంకరించారు.

**శోభాయమానంగా సిరుల తల్లి స్నపన తిరుమంజనం...** కంకణబట్టర్ శ్రీనివాస చార్యులు ఆధ్వర్యంలో పంచమి తీర్థ మండపంలో అమ్మవారికి,చక్రత్తాళ్వార్‌కు ఉదయం 10 నుండి 11.45 గంటల వరకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు. అమ్మవారికి అలంకరించిన పూల మాలలు, కిరీటాలు భక్తులకు కనువిందు చేశాయి. వడ్ల గింజలు, పసుపు గడ్డలు, వట్టి వేరు, బ్లాక్‌గ్రేప్స్, రోజ్‌పెడల్స్, తులసి మాలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



తమిళనాడులోని తిరుపూర్‌కు చెందిన దాతలు ఈ మాలలను విరాళంగా అందించారు. ఆకట్టుకున్న ఫలపుష్పం మండపం పంచమి తీర్థం సందర్భంగా పంచమి మండపం వద్ద ఏర్పాటు చేసిన ఫలపుష్ప మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

ఇందులో ఆస్ట్రేలియా ఆరంజ్, తామరపూలు, రోజాలు, లిల్లీలు, 25 వేల కట్ ఫ్లవర్స్, 1.5టన్నుల సాంప్రదాయ పుష్పాలతో గార్డెన్ సిబ్బంది అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం 12.15 నుండి 12.20గంటల మధ్య పంచమి తీర్థం (చక్రస్నానం) ఘట్టం ఘనంగా జరిగింది. చక్రత్తాళ్వార్‌తో పాటు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తజనం పద్మ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. కాగా రాత్రి 7.30 గంటలకు బంగారు తిరుచ్చి వాహనంలో అమ్మ వారి ఉత్సవర్లను ఊరేగించనున్నారు. అనంతరం రాత్రి10 నుండి 11గంటల వరకు శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయ్యర్ స్వామి, చిన్నజీయ్యర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈఓ జె.శ్యామల రావు దంపతులు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని, బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, శాంతా రామ్, నన్నపనేని సదాశివరావు, ఎస్.నరేష్ కుమార్, జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్‌వో శ్రీధర్, ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏవీఎస్వో సతీష్ కుమార్, ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబు స్వామి, సూపరింటెండెంట్ రమేష్, శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



### నేడు ఆలయంలో పుష్పయాగం

డిసెంబరు 7వ తేదీ శనివారం సాయంత్రం 5 నుండి రాత్రి 8 గంటల వరకు ఆలయంలో పుష్పయాగం వైభవంగా జరుగనుంది.

## శ్రీవారి ఆలయం నుండి పద్మావతి అమ్మవారికి సారె

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవారం పంచమి తీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆల యం నుంచి సారె సమర్పించా రు. ప్రతి ఏటా పంచమితీర్థం రోజున తిరుమల నుంచి సారె తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ముందుగా శ్రీవారి ఆలయంలో ఉదయం 2.30 నుండి పరిమళాన్ని(నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం) విమాన ప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం శ్రీవారి వక్షఃస్థల లక్ష్మీ అమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 4.30 గంటలకు తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు, ఆభరణంతో కూడిన సారె ఊరేగింపు మొదలైంది. ఆలయ మహా ద్వారం వద్ద సారెను టీటీడీ ఈఓ శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సారెను ఆలయ నాలుగు మాడ వీధుల గుండా ఊరేగించి అనంతరం కాలినడకన తిరుమల నుంచి తిరుపతిలోని అలిపిరి వద్దకు తీసుకెళ్లారు. అక్కడినుండి కోమలమ్మ సత్రం, కోదండరామాలయం, గోవిందరాజస్వామి ఆలయం, లక్ష్మీపురంసర్కిల్, శిల్పారామంట నుండి తిరుచానూరు పసుపు మండపం మీదుగా ఆలయం వద్ద అమ్మవారికి సారె సమర్పించారు. ఆభరణంతో కూడిన శ్రీవారి సారెను అలిపిరి వద్ద అదనపు ఈవో వెంకయ్య చౌదరి జేఈవో వీరబ్రహ్మంకు అందజేశారు.





## భక్తులకు అన్నదానం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:**

తిరుచానూరు పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం సందర్భంగా శుక్రవారం తిరుచానూరులో తిరుపతి జిల్లా జనసేన సీనియర్ నాయకులు పూసా మాధవరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## రైతుల సమస్యల పరిష్కారానికే మీ భూమి-మీ హక్కు రెవెన్యూ సదస్సు

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** రైతుల సమస్యల పరిష్కారానికి “మీ భూమి-మీ హక్కు” రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ రామచంద్రాపురం మండలం కమ్మపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే నాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. రెవెన్యూ సదస్సులో పాల్గొనటానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నానికి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నాని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇది ప్రజలందరి ఆశలు, ఆకాంక్షల మేరకు ఏర్పాటైన ప్రజా ప్రభుత్వమన్నరు.సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత చేపట్టిందని, అందులో భాగంగానే గత ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతోనే రద్దు చేశాదని గుర్తు చేశారు. ‘మీ భూమి-మీ హక్కు’ నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహి బిషన్) యాక్ట్-2024ను ప్రవేశపెట్టామని, దీనికి కొన సాగింపుగా ఈ నెల 6వ తేదీ నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సు లు నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేసిందన్నారు. రైతు లకు భూమితో ఉండే అనుబంధం విడదీయరానిదని,ప్రతీ కుటుంబానికి భూమి అనేది ఒక భరోసా, ఒక ఆస్తి, ఒక భవిష్యత్తు ఆధారమని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తల పెట్టారని, దానికి అనుగుణంగా గ్రామా లలో సదస్సులు నిర్వహణ జరుగుతున్నట్లు చెప్పారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొదటి సారిగా కమ్మపల్లి గ్రామానికి, కమ్మపల్లి ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేని స్కూలు సిబ్బంది శాలువాతో సత్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే చెట్ల నాటారు. రామచంద్రపురం మండల ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాష, ఎంపీడీవో ఇందిరా, రామచంద్రపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీలకంఠ చౌదరి, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, కొరహరి హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవరత్నం యాదవ్, సునీల్ యాదవ్, గిరిధర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116